క్లుప్తంగా

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ప్రభుత్వ విప్ అయిలయ్య



సీఎంతో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట: ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గురువారం సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ పట్టణ ఏఈ సాయికృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ అంతరాయానికి ప్రజలు, సహకరించాలని కోరారు.

ఘనంగా సుదర్శన హోమం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో గురువారం సుదర్శన హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు అంకం వినోద్, వేశాల మురళి, బత్తుల బాలాజీ, జోగు బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు యువత బానిస కావొద్దు

మోత్కూరు : మత్తు పదార్థాలకు యువత బానిస కావొద్దని విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్ అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాలడుగు సాయి, దేశపాక శివ, పందుల విగ్నేష్, సూరారం భారత్ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ఆలేరురూరల్ : మండలంలోని టంగుటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు గురువారం లయన్స్ క్లబ్ గ్రేటర్ జనగాం సంస్థ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కన్నా పరుశరాములు, బూడిద శ్రీనివాస్, హరికిషన్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీకాంత్, ఉపాధ్యాయులు కోడం రమాదేవి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులను మాతృ సంస్థలకు పంపాలి

యాదగిరిగుట్ట: వివిధ దేవాలయాల్లో విధులు నిర్వహిస్తూ ఇతర శాఖలకు బదిలీపై వెళ్లిన ఉద్యోగులను తిరిగి మాతృ సంస్థలకు పంపించేలా చర్యలు తీసుకోవాలని ప్రధాన దేవాలయాల జేఏసీ చైర్మన్ గజివెల్లి రమేష్‌బాబు కోరారు. టీఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, జనరల్ సెక్రటరీ ముజీబ్‌లతో కలిసి గురువారం దేవాదాయశాఖ కమిషనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దేవాదాయశాఖ కమిషనర్‌ను కలిసిన వారిలో ఆయా ఆలయాల ఏఈఓలు జూశెట్టి కృష్ణ, ప్రతాప్ నవీన్ కుమార్, దాసోజు నరేష్, పర్యవేక్షకులు దయానంద్ ఉన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలి

భువనగిరిటౌన్ : ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, బుగ్గ ఉదయ్, మైసూల నరేందర్, పుట్టల ఉదయ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని వినతి

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాక శివారులోని 273 సర్వే నంబర్‌లో గల ప్రభుత్వ భూమిని సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని కోరుతూ పలువురు గ్రామస్తులు గురువారం తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేశబోయిన సూర్యనారాయణ, నోముల మల్లేశం, దేశబోయిన మల్లేష్, పంతంగి కిష్టయ్య, బద్దం నర్సింహ, సిరికొండ జహంగీర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఆలేరురూరల్ : మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో పద్మశాలీ సంఘం సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తీరందాస్ ధనుంజయ్ అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సామల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా అమృతం నరసింహులు, చింతకింది బలరాం, గుండు బిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా అంకం రాజు, కోశాధికారి అంకం మల్లేషం, కార్యదర్శులుగా ఎలగందుల రామరుషి, మార్కండేయ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో దాసి శంకర్, కటకం వెంకటేష్, శ్రీహరి, లక్ష్మీనర్సయ్య, వాసుదేవ్, రచ్చ రామ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పల్లె ఎన్నికలకు కసరత్తు

- 12మంది నోడల్ అధికారుల నియామకం
- ఇటీవల పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితా విడుదల
- గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి



భువనగిరిటౌన్ : గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే గ్రామాల వారీగా ఓటరు జాబితాలను విడుదల చేశారు. ఓటర్లకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను సైతం ఏర్పాటు చేయగా.. ఎన్నికల నిర్వహణకు సంబంధించి 12మంది నోడల్ అధికారులను నియమిస్తూ కలెక్టర్ హనుమంతరావు ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కో అంశంపై ఒక్కో అధికారిని నియమించి బాధ్యతలు అప్పగించారు.

నోడల్ అధికారుల వివరాలు..

పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులకు బాధ్యతలు అప్పగించారు. జిల్లా విద్యాధికారి సత్యనారాయణకు ఎన్నికల సిబ్బంది నియామకం, జెడ్పీ డిప్యూటీ సీఈఓ విష్ణువర్ధన్‌రెడ్డికి ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకుల శ్యాంసుదర్‌కు బ్యాలెట్ బాక్స్‌ల నిర్వహణ, అదనపు డీఆర్‌డీఓ జి.సురేష్‌కు పోలింగ్ బాక్స్‌ల రవాణ, డీఆర్‌డీఓ టి.నాగిరెడ్డి పోలింగ్ అధికారులకు శిక్షణ, జిల్లా క్రీడాల అధికారి ధనుంజయ్‌కు ఎన్నికల సామగ్రి తరలింపు, జిల్లా మేనేజర్ జగదీశ్‌కుమార్ అబ్జర్వర్, జిల్లా కో ఆపరేటీవ్ అధికారి శ్రీధర్‌కు ఎన్నికల వ్యయ పర్యవేక్షణ, వలిగొండ తహసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డికి బ్యాలెట్ పత్రాల ముద్రణ, డీపీఆర్ఓ అనురాధ మీడియా కమ్యూనికేషన్స్, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి పి.సాహితికి హెల్ప్‌లైన్స్, సిబ్బంది ఫిర్యాదులు స్వీకరణ, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావుకు ఎన్నికల రిపోర్ట్స్, రిటర్న్ పనుల నిర్వాహణ అప్పగించారు.

రిజర్వేషన్ల మార్పుపై చర్చ..

స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల మార్పునకు సంబంధించి పల్లెల్లో విస్తృత చర్చ జరుగుతోంది. రిజర్వేషన్లు మారితే తమ గ్రామాల్లో సర్పంచ్‌గా, మండలాల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీగా ఏ సామాజిక వర్గానికి అవకాశం వస్తుందనే దానిపైనా సర్వత్ర చర్చలు జరుగుతున్నాయి. ఇప్పటికే గ్రామాల్లో ఆశావహులు తమ అనుచరులతో సమావేశాలు నిర్వహించుకోవడం, రిజర్వేషన్ మనకే అనుకూలంగా వస్తుందంటూ లెక్కలు వేసుకోవడం.. ఒకవేళ మనకు అనుకూలంగా రాకపోతే ఏం చేయాలి.. రిజర్వేషన్ అనుకూలంగా వస్తే నాకే సపోర్టు చేయాలంటూ వేసంప్రదింపులు చేసుకుంటున్నారు. మొత్తంగా సంక్రాంతి కంటే ముందే పల్లెల్లో స్థానిక జోష్ మొదలైందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి



మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ మల్లేశం

ఆలేరురూరల్ : సహకార సంఘాల బలోపేతానికి కృషి ప్రభుత్వం కృషి చేస్తుందని పీఏసీఎస్ చైర్మన్ మొగులుగాని మల్లేషం అన్నారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలోని పీఏసీఎస్ ఆవరణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగానికి సేవలందించడంలో పీఏసీఎస్ ఎప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. రైతులంతా సహకార సంఘాల్లో సభ్యత్వం కలిగి ఉండి సంఘాల ద్వారా అందిస్తున్న రుణాలు, ఇతర రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చింతకింది మురారి, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, డైరక్టర్లు కూళ్ల సిద్దులు, కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి, మల్లేషం, బీసు కృష్ణంరాజు, నాయకులు ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, చెక్క వెంకటేష్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దగూడెంలో పెండింగ్‌లో ఉన్న అభివృదికథ పనులను పూర్తి చేయాలని కోరుతూ ఆ గ్రామస్తులు గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. పిలాయిపల్లి నుంచి జూలూరు వరకు అసంపూర్తిగా ఉన్న రోడ్డును పూర్తి చేయించాలని, దిల్‌సుఖ్‌నగర్ నుంచి వయా కవాడిపల్లి మీదుగా పోచంపల్లి వరకు ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పక్కీరు మల్లారెడ్డి, పక్కీరు నర్సిరెడ్డి, మన్నె పద్మారెడ్డి, నాయకులు గట్టు రాంరెడ్డి, మహ్మద్, బాబా, కాసుల మల్లేష్, కొంగరి రాంరెడ్డి, లక్ష్మారెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ రైతు పక్షపాతి



బొమ్మలరామారం : నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



రాజాపేట : పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

బొమ్మలరామారం : ప్రధాని మోదీ రైతు పక్షపాతి అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. కిసాన్ సమ్మాన్ నిధి కింది రైతులకు ఇచ్చే పెట్టుబడి సాయాన్ని రూ.10 వేలకు పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి మల్లేశం, రంగారామా గౌడ్, మండల అధ్యక్షుడు చిమ్ముల రవీందర్ రెడ్డి, ఫక్కీరు రాజేందర్ రెడ్డి, కుర్మిండ్ల ఈశ్వర్ గౌడ్, భీమరి రాజు,జగ్గర్ల ఆనంద్ గౌడ్, బైరగోని మహేష్ గౌడ్,చీర గణేష్, నర్సింహ రెడ్డి, గంగాదేవి శ్రీశైలం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

ఆత్మకూరు(ఎం): కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు ఏడాదికి అందించే పెట్టుబడి సాయాన్ని రూ.6 వేల నుంచి రూ.10వేలకు పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధర్యంలో గురువారం పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, బండారు సత్యనారాయణ, బూడిద నరసింహ, సైరెడ్డి చంద్రారెడ్డి, లోడి వెంకటయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

రైతు సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం

రాజాపేట : రైతు సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మెండు భగవాన్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ. 10వేలు, డీఏపీ 50కేజీల బస్తాను రూ. 1350లకే ఇవ్వనున్నట్లు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో గురువారం ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు మాధురి, బాల్‌రెడ్డి, బింగి శ్రీను, దాచపల్లి శ్రీను, మేకల రమేష్, గుజ్జల రామచంద్రం, శేఖర్‌రెడ్డి, సిద్దులు, శ్రీధర్, లక్ష్మణ్, ఉపేందర్, మౌనిక, శివ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సివిల్ సప్లయ్ హమాలీల సమ్మె

రామన్నపేట : పెంచిన సివిల్ సప్లయ్ హమాలీల కూలి రేట్ల జీఓ అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె నర్సింహ, సీపీఐ మండలకార్యదర్శి ఊట్కూరి నర్సింహ డిమాండ్ చేశారు. సివిల్ సప్లయ్ గోదాం ఎదుట హమాలీ కార్మికులు చేస్తున్న సమ్మెకు గురువారం వారు మద్దతు తెలిపారు. హమాలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మెలో శివరాత్రి సమ్మయ్య, బండ స్వామి, తోటకూరి అంజయ్య, మోటె నగేష్, ఏనుగు అచ్చాలు, గొరిగె రవి, పెంటయ్య, మోటె వెంకటేష్, ఉప్పలయ్య, మహేష్ పాల్గొన్నారు.

పెంచిన కూలి రేట్ల జీఓ విడుదల చేయాలి

మోత్కూరు : సివిల్ సప్లయ్‌లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు పెంచిన కూలి రేట్ల జీఓను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సివిల్ సప్లయ్ హమాలీలు మోత్కూరు గోడౌన్ వద్ద చేపట్టిన సమ్మెకు గురువారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. రెండేళ్లకోసారి కూలి రేట్లు పెంచేందుకు గత ప్రభుత్వం జీఓ విడుదల చేసిందన్నారు. ఆ జీఓ ప్రకారం కూలి రేట్లు ఇవ్వాల్సి ఉన్న ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సామల శోభన్‌బాబు, సీపీఐ పట్టణ కార్యదర్శి పులకరం మల్లేష్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి జంగ నర్సయ్య, ఏఐటీయూసీ నాయకులు గొలుసుల యాదగిరి, సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ మోత్కూరు పాయింట్ అధ్యక్షుడు పురుగుల రవి, హమాలీ యూనియన్ సీనియర్ నాయకులు పురుగుల మారయ్య, జీడయ్య, పరశురాములు, వెంకటయ్య, రమేష్, మల్లయ్య, శ్రీను, రాము, యాదగిరి, మహేష్, మచ్చగిరి, కృష్ణ, సోమయ్య, అనిల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : సివిల్ సప్లయ్ గోదాం ఎదుట సమ్మె చేస్తున్న హమాలీ కార్మికులు



మోత్కూరు : సమ్మెలో పాల్గొన్న సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులు

చౌటుప్పల్ : సివిల్ సప్లయ్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు పెంచిన కూలి రేట్ల జీఓను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సివిల్ సప్లయ్ హమాలీస్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం కొనసాగింది. వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాం వద్ద చేపట్టిన సమ్మెకు సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చనగోని గాలయ్య మద్దతు తెలిపారు. కార్యక్రమంలో పాపగళ్ల శంకరయ్య, యాదయ్య, నరేష్, సైదులు, లింగస్వామి, లింగస్వామి, ఈశ్వర్, మల్లయ్య, శ్రీకాంత్, స్వామి, బాబు, నర్సింహ, మహేష్, సంజీవ పాల్గొన్నారు.

మదర్ డెయిరీ నెయ్యిని కొనసాగించడంపై హర్షం

యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి మదర్ డెయిరీ నుంచి వచ్చే నెయ్యినే కొనసాగించాలని మదర్ డెయిరీ చైర్మన్ జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానానికి నల్లగొండ, రంగారెడ్డి డెయిరీకి నెయ్యి కాంట్రాక్టును ఇప్పించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండ సురేఖ, విప్ అయిలయ్యల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ డైరెక్టర్లు కల్లెపల్లి శ్రీశైలం, గొల్లపల్లి రాంరెడ్డి, పుప్పాల నర్సింహ, ప్రభాకర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, జంగయ్య, నర్సింహారెడ్డి, నరేందర్‌రెడ్డి, ఉప్పల్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్, బందారపు బిక్షపతి, గుండ్లపల్లి భరత్‌గౌడ్, బొజ్జ సాంబేష్ తదితరులున్నారు.



సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఏబీ బర్ధన్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం ఏబీ బర్ధన్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చెక్క వెంకటేష్, పల్లె శ్రీనివాస్, అంజనేయులు, జహంగీర్, భవాని, జానమ్మ, రవి పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా నాగేశ్వర్‌రావు

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పోచంపల్లి తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన మహేందర్‌రెడ్డి ఇటీవల ఉద్యోగ విరమణ పొందారు. దీంతో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వర్‌రావు ను ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనను ఎంఆర్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి, ఏఆర్ఐ నర్సింహారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సైదిరెడ్డి, సిబ్బంది కరుణాకర్, కృష్ణ, సౌజన్య, ర హీం, గాలిబ్, వడ్డేమోని వెంకటేశం శుభాకాంక్షలు తెలిపారు.

న్యూఇయర్ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ



రాజాపేట : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు



అడ్డగూడూరులో..

రాజాపేట : పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను గురువారం మండల విద్యాధికారి చందా రమేష్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కుంట్ల అమరేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు సంపతి సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శి గౌటె బాలరాజు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, శశికుమార్, కార్యదర్శి రాంప్రదాస్, వీరస్వామి, ఎండీ గౌస్‌పాషా, శ్రీకాంత్, రజిత, ప్రభాకర్‌రెడ్డి, ప్రదీప్‌కన్నా, అరుణకుమార్, వంశీధర్ పాల్గొన్నారు. మండల కేంద్రంలోని సాక్షిపాత్ర మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను టీజీ క్రిస్టియన్ సేవా సమితి అధ్యక్షుడు పాల్‌రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, సిల్వాను, జీవన్‌రెడ్డి, లూదియా, ఎస్తేర్‌రాణి, రూతు, పరిమళ, సాత్విక్, దివ్య, నిర్మల, పినహాస్‌రెడ్డి, ఫిలెమోన్‌రెడ్డి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన న్యూఇయర్ క్యాలెండర్‌ను గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో తహసీల్దార్ శేషగిరి రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కూరాకుల రవీందర్, ప్రధాన కార్యదర్శి కూరెళ్ల యాకస్వామి , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సుదగాని యాదగిరి, పాల బిందెల వెంకటేశ్వర్లు, సైదులు, లక్ష్మయ్య, వెంకటయ్య, సామ్సన్ నరేష్, స్వప్న, ఉమాదేవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకురాలు స్వర్ణలత, సత్యనారాయణ, గుజ్జుల సురేందర్‌రెడ్డి, తాడూరి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీలను గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో పలువురికి బహూకరించారు. తహసీల్దార్ రాంప్రసాద్, సీడీపీఓ జ్యోత్స్న, ఎస్ఐ డి.నాగరాజుకు నూతన డైరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ మోత్కూరు మండల అధ్యక్షులు సూరోజు భాస్కరాచారి, ప్రధాన కార్యదర్శి అవిశెట్టి అవిలుమల్లు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యూఇయర్ వేడుకలు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట జూనియర్ సివిల్ కోర్టు, జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత పాల్గొని కేక్ కట్ చేశారు. వేడుకల్లో యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడ్ల స్వామి, ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జూకంటి రవీందర్, యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీహరి, న్యాయవాదులు రాజిరెడ్డి, సాయికృష్ణ, పెంట రమేష్, వీరాస్వామి, ఐరేణి కృష్ణ, గణేష్, సంతోష, రేణుకా, నవితా, శ్రీనివాస్ గౌడ్, సిద్దులు, సత్యనారాయణ, కిరణ్, పోశెట్టి, మురళీకృష్ణ, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలి

చౌటుప్పల్ : రాబోయే మున్సిపల్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని 30, 31, 34వ బూత్ కమిటీల సమావేశాలను నిర్వహించారు. ఎన్నికల అధికారి గోశిక పురుషోత్తం ఆధ్వర్యంలో నూతన కమిటీ అధ్యక్షులను ఎన్నుకున్నారు. 30వ బూత్ అధ్యక్షుడిగా గోశిక ధనుంజయ్య, 31వ బూత్ అధ్యక్షుడిగా చింతకింది సంపత్‌గౌడ్, 34వ బూత్ అధ్యక్షుడిగా గోశిక భావనాఋషిలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, గోశిక మురళి, గోశిక భాస్కర్, నోముల రఘునాథ్, బడుగు కృష్ణ, గోశిక పూర్ణచందర్, జెల్ల నారాయణ, గోశిక నరహరి, మోహన్, బడుగు ప్రభాకర్, శ్రీనివాస్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

బీబీనగర్: మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో కిడ్స్ కింగ్‌డమ్ గ్రామర్ హైస్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయులు మోహన్‌దాసు, శేఖర్ రెడ్డి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

రామన్నపేట : మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి కొండగడప శివరాం మృతి చెందాడు. మాజీఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం శివరాం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయనవెంట పార్టీ నాయకులు పోచబోయిన మల్లేశం, సాల్వేరు అశోక్, బాలగోని నర్సింహ, ఎండీ ఆమెర్, ఎస్‌కే చాంద్, జాడ సంతోష్, ఆవుల శ్రీధర్, బొడ్డు అల్లయ్య, నోముల లింగస్వామి, కొండగడప చింటూ ఉన్నారు. సిరిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ కార్యకర్త కొంగరి విఠలయ్య మృతి చెందాడు. గురువారం స్థానిక నాయకులు ఆయనకు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో అప్పం రామేశ్వరం, రాపోలు రమేష్, గుండు రాములు, అప్పం శ్రీనివాస్, జెల్ల శ్రీనాదం, లక్ష్మీనారాయణ, రాపోలు పాపయ్య, సత్తయ్య, పున్న యాదగిరి, గంజి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

శిథిలమవుతున్న ‘డబుల్’ ఇళ్లు

- గత ప్రభుత్వ హయాంలో కొండమడుగు గ్రామానికి 30డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు
- నాలుగేళ్ల క్రితమే నిర్మాణాలు పూర్తయినా పంపిణీకి నోచుకోని వైనం
- అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన ఇళ్లు



నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని ఛత్రఖానిగూడెంలో కోట్లాది రూపాయలు వెచ్చించి గత ప్రభుత్వం నిర్మించిన 30 డబుల్ బెడ్ రూం ఇళ్లు ప్రస్తుతం శిథిలమవుతున్నాయి. నాలుగేళ్ల క్రితమే ఇళ్ల నిర్మాణాలు పూర్తయినా లబ్ధిదారులకు నేటికీ పంపిణీ చేయలేదు. పంపిణీలో జాప్యం కారణంగా అవి అర్హులకు అందకుండా పోతున్నాయి. అప్పటి అధికారులు, పాలకుల నిర్లక్ష్యం వల్ల కోట్లు వెచ్చించి నిర్మించిన ఇళ్లు ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి. ప్రభుత్వం మారడంతో డబుల్ బెడ్రూం ఇళ్ల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది.


నిర్మాణాలు పూర్తయినా..

గత ప్రభుత్వం మండలంలో మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న కొండమడుగు గ్రామానికి 30 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేసింది. దీంతో 2017 జూలైలో కొండమడుగు గ్రామ పంచాయతీ పరిధిలో ఆవాస గ్రామమైన ఛత్రఖానిగూడెంలో ఇళ్ల నిర్మాణ పనులకు అప్పటి ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఇళ్ల నిర్మాణాలు 2020లోనే పూర్తయ్యాయి. అయితే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామంలో గ్రామ సభ నిర్వహించి లబ్ధిదారులు దారులను ఎంపిక చేయగా ఎంపికలో అవకతవకలు జరగాయని స్థానికులకు కాకుండా స్థానికేతరులను ఎంపిక చేశారని గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడంతో ఇళ్ల పంపిణీ నిలిచివేశారు. ఇళ్లు నిర్మించి నాలుగేళ్లవుతున్నా నేటికీ పంపిణీకి నోచుకోవడం లేదు.

అడవిని తలపిస్తున్న ఇళ్ల సముదాయం

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో పిచ్చి మొక్కలు పెరిగి అడివిని తలపిస్తుంది. తాగునీటి, డ్రెయినేజీ పైపులైన్లు పూర్తిగ ధ్వంసమయ్యాయి. తలుపులు, కిటికీలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇళ్లకు తాళాలు లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు డబుల్ ఇళ్లు అడ్డాగా మారుతున్నాయి. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి ఇళ్లను పంపిణీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇళ్లు పంపిణీ చేయాలి



గత ప్రభుత్వం హయాంలో పూర్తి స్థాయిలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు నేటికీ పంపిణీ చేయలేదు. దీంతో ఇళ్లు శిథిలావస్థకు చేరుతున్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు డబుల్ ఇళ్లు అడ్డాగా మారుతున్నాయి. ఇప్పటికై నా అధికారులు స్పందించి డబుల్ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లు పంపిణీ చేయాలని కోరుతున్నాం.

–చింతల సుదర్శన్‌రెడ్డి, కొండమడుగు

పుష్పుల్ రైళ్ల నంబర్లలో మార్పులు

భువనగిరి : భువనగిరి రైల్వే స్టేషన్ మీదుగా సికింద్రాబాద్ నుంచి కాజీపేట, కాజీపేట నుంచి సికింద్రాబాద్‌కు రాకపోకలు సాగించే పలు రైళ్ల సర్వీస్ నంబర్లలో మార్పులు చోటు చేసుకున్నాయి. సికింద్రాబాద్ నుంచి కాజీపేట మధ్య భువనగిరి మీదుగా వెళ్లే పుష్పుల్ రైళ్ల నంబర్లు మారాయి. కాగా భువనగిరి రైల్వే స్టేషన్ మీదుగా సికింద్రాబాద్ నుంచి కాజీపేట, కాజీపేట నుంచి సికింద్రాబాద్ వెళ్లే రైళ్ల ప్రయాణ వేళలు యాదావిధిగా కొనసాగనున్నాయి.

కాజీపేట నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్లే రైళ్లు భువనగిరిలో ఆగు వేళలు..

ఢిల్లీ–హైదరాబాద్(1గం.28ని.), కాకినాడు పోర్టు –లింగంపల్లి గౌతమి ఎక్స్‌ప్రెస్(3గం.31ని), వరంగల్– సికింద్రాబాద్(7గం. 04), కాఘజ్‌నగర్–సికింద్రాబాద్(8గం.44ని), భద్రాచలం రోడ్–సికింద్రాబాద్(9గం.32ని.), గుంటూరు–సికింద్రాబాద్(12గం.04ని), షాలిమార్–హైదరాబాద్(15గం.24ని), వరంగల్–హైదరాబాద్(16గం.14ని), కాఘజ్‌నగర్–సికింద్రాబాద్(16గం.34ని), కాఘజ్‌నగర్–సికింద్రాబాద్(18గం.36ని), తిరుపతి– ఆదిలాబాద్(18గం.55ని.), గుంటూరు–సికింద్రాబాద్(20గం.49ని) వెళ్లనున్నాయి.



సికింద్రాబాద్ నుంచి కాజీపేట వైపు ..

హైదరాబాద్–కాఘజ్‌నగర్(5గం.55ని), ఆదిలాబాద్–తిరుపతి(6గం.42ని), సికింద్రాబాద్ –గుంటూరు(8గం.14ని.), సికింద్రాబాద్ –కాఘజ్‌నగర్(8గం.55ని), హైదరాబాద్–షాలిమార్(9గం.01ని.), సికింద్రాబాద్–వరంగల్(10గం.33ని.), సికింద్రాబాద్–గుంటూరు(13గం.14ని.), సికింద్రాబాద్–కాఘజ్‌నగర్(16గం.12ని.), సికింద్రాబాద్–భద్రాచల్‌రోడ్(18గం.22ని.), హైదరాబాద్–కాజీపేట(20గం.03ని.), లింగంపల్లి–కాకినాడుపోర్టు(21గం.54ని.), హైదరాబాద్–ఢిల్లీ(23గం.55ని.)వెళ్లనున్నాయి.

నంబర్లు మారిన రైళ్ల వివరాలు

పాత నంబర్	మారిన నంబర్	రైలు మార్గం	సమయం
07757	67764	కాజీపేట నుంచి సికింద్రాబాద్	ఉ 7.14 గం.
07462	67761	సికింద్రాబాద్ నుంచి వరంగల్	ఉ 10.14 గం.
07603	67762	వరంగల్ నుంచి సికింద్రాబాద్	సా. 4.14 గం.
07758	67763	సికింద్రాబాద్ నుంచి కాజీపేట	సా. 7.35 గం.